నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 23 మార్చి 2023

కార్మికవర్గంపై లేబర్‌కోడ్స్ కత్తి

అనాథ పిల్లలకు నిత్యావసర సరుకుల అందజేత



నవ తెలంగాణ- దౌల్తాబాద్

మండల పరిధిలోని హైమత్‌నగర్‌లో అనాథ పిల్లలకు సోహెలే ఫౌండేషన్ తరపున ప్రతినెలా నిత్యావసర సరుకులను అందజేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సరుకులు పంపిణీ చేశారు. సాదియా, బాబు, ఫెరోజ్ పిల్లలు తినడానికి తిండి లేకపోవడంతో ప్రతినెలా చిన్నారులకు నిత్యావసర సరుకులను అందజేస్తున్నారు.

బీఆర్ఎస్ చేరికల కమిటీ ఇంచార్జీల నియామకం

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి,గూడెం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బోయినిపల్లి శ్రీనివాస్ రావు, చింతకింది శ్రీనివాస్ గుప్తాను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశానుసారం మండల బీఆర్ఎస్ పార్టీ చేరికల కమిటీ నూతన ఇంచార్జీలుగా నియమించినట్టు మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి బుధవారం తెలిపారు. తమపై నమ్మకంతో చేరికల కమిటీల ఇంచార్జీలుగా నియమించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నియమాకానికి సహకరించిన మండల బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులకు శ్రీనివాస్ రావు,శ్రీనివాస్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన వడ్ల సత్తమ్మ(88) బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

మా గ్రామాన్ని హుస్నాబాద్ లో కలపాలి





నవతెలంగాణ-అక్కన్నపేట

చౌటపల్లి గ్రామాన్ని హుస్నాబాద్ మండలంలో కలపాలంటూ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గద్దల రమేష్, ఉపసర్పంచి పోశెట్టి, బారాస గ్రామ శాఖ అధ్యక్షుడు వెల్ది రంగారావు, రైతు సంఘం అధ్యక్షులు రాజయ్యలను గ్రామస్తులు గ్రామపంచాయతీలో నిర్బంధించి తాళం వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హుస్నాబాద్ మండలంలో ఉన్న మా గ్రామాన్ని ముందుగా అక్కన్నపేటలో కలిపిందని, కనీసం ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా అక్కన్నపేట మండలంలో కలపడం దారుణమన్నారు. తాజాగా అక్కన్నపేట మండలం నుండి కొన్ని గ్రామాలను హుస్నాబాద్ మండలంలో విలీన చేయడంతో పాటు చౌటపల్లిని హుస్నాబాద్‌లో కలపాలని గ్రామస్తులు కోరారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతి వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - సిద్దిపేట

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్‌ల వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.విద్యనాథ్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలు తీసిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. విప్లవ వీరుల ఉద్యమస్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర లో అధికారం చలాయిస్తున్న బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను, మత ఉన్మాదాన్ని రోజురోజుకు పెంచి పోషిస్తుందని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగం నాయకులు ప్రదీప్, ప్రణయ్, హిమవంతు కృష్ణ, భగవాన్, ఉదయ్ కిరణ్, అనిల్ కుమార్, అఫ్రోజ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

- బ్రిటిష్‌పాలన కంటే మోడీ పాలనలోనే నియంతృత్వం అధికం
- పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు తూట్లు
- కార్పొరేట్లకు అనుకూలంగా లేబర్‌కోడ్స్
- ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న మోడీ
- కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కరువు





నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మికుల పరిస్థితి అధ్వానంగా మారింది. పారిశ్రామిక రంగ కార్మికుల పరిస్థితి మరింత ప్రమాదంగా మారింది. స్కీం వర్కర్లు కనీస వేతనాలకు నోచుకోని పరిస్థితి ఉంది. కార్మికులకు దిక్కుమక్కు లేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరిగింది. భారీ మట్టి తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో పారిశ్రామిక కార్మికులతో పాటు సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాం వివిధ స్కీంలలో పనిచేసే అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మధ్యాహ్న భోజన కార్మికులు ఐకెపి వివో ఏలు ఉన్నారు. వర్షం పడుతుంది భవనిర్మాణ కార్మికులు కార్మికులు కనీస గుర్తింపును మార్చు కోవట్లేదు. కేంద్రం తెచ్చిన నూతన మోటార్ వాహ నాలు చట్టం వల్ల ట్రాన్స్పోర్ట్ రంగోలి మెదక్ జిల్లాలో లారీ ఆటో బస్సు ట్రాలీ ట్రక్కు కారు జీపు లాంటి వాహనాలు యజమానులు డ్రైవర్లు కార్మికుల కు పన్నుల భారం వల్ల పూట గడిచే పరిస్థితి లేదు.

ప్రమాదపుటంచులో పారిశ్రామిక రంగ కార్మికులు

పరిశ్రమకరంగంలో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి ప్రమాదంలోకి నెట్టబడింది. సంగారెడ్డి జిల్లాలో పటాన్చెరువు ప్రాంతంలోని పాశమైలారం, బొంతపల్లి, జిన్నారం, ఆర్సీపురంతో పాటు ఆత్మకూర్, జహీరాబాద్, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి తదితర ప్రాంతాల్లో భారీ, మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పారు. మెదక్ జిల్లాలోని నర్సాపూర్, తూప్రాన్ ప్రాంతాల్లో కూడా భారీ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో గజ్వేల్ ప్రాంతంలో అనేక పరిశ్రమలు నడుస్తున్నాయి. ఈ ప్రాంతాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో కేంద్ర కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడల వల్ల కంపెనీలలో కార్మికులకు వేతనాలు పెంపు, సదుపాయాలు, సంక్షేమం, ప్రమాద బీమా, ఈఎస్ఐ పీఎఫ్ ఒంటి సమస్యలను కొట్లాడు సాధించుకోవాల్సి వస్తుంది బిజెపి లేబర్ కోట్లు తీసుకురాక ముందు కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్మిక చట్టాలు అమలులో ఉండేవి వాటిని లేబర్ ఆఫీసు ద్వారా కోట్ల ద్వారా అమలు చేయించుకోవడం కార్మిక సంఘాలు ఏర్పడి యూనియన్ల కొట్లాడం కొనసాగే మోడీ ప్రభుత్వం వచ్చాక కార్మిక చట్టాలన్నీ రద్దు చేయబడి లివర్ కోడ్లుగా మార్చిన నూనె పారిశ్రామిక కార్మికులకు ఎలాంటి సదుపాయాలు లేకుండా పోయాయి కంపెనీల ప్రయోజనాలు కార్పొరేటర్ లాభాలు తప్ప సంపదను పోగు చేస్తున్న ఉత్పత్తి చేస్తున్న కార్మికుల సంక్షేమాన్ని మాత్రం లేబర్ కోడలు పట్టించుకున్న పరిస్థితి లేదు. కొన్ని కంపెనీలలో సిఐటియు ట్రేడ్ యూనియన్ బలంగా ఉండి వేతన ఒప్పందాలు చేస్తున్న పరిస్థితి ఉన్నది యూనియన్లు బలంగా లేని చోట కార్మికులకు కనీస వేతనాలు కూడా అమలు కావట్లేదు

> స్వాతంత్ర్యం రాకముందు కార్మిక వర్గం ఏ బానిసత్వంలో మగ్గిందో మళ్లీ అదే పరిస్థితిలోకి వారిని నెట్టేందుకు ప్రధాని మోడీ లేబర్ కోడ్స్ తీసుకొచ్చారు. స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యానంతరం కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తూ కార్పొరేట్ల లాభాలకు అనుకూలంగా లేబర్ కోర్సును రూపొందించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదు. ఉద్యోగ భద్రత కరువైంది. సంక్షేమం గాలికొదిలేశారు. రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మేస్తున్నారు. మరోపక్క బీజేపీ ఆర్ఎస్ఎస్ లు మతోన్మాద పోకడలతో కార్మిక వర్గంలో మతం, కులం పేరుతో చిచ్చు రగిలిస్తున్నాయి. 8 ఏళ్ల బిజెపి పాలనలో కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కంపెనీల యజమానులు, కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూరుస్తున్న పరిస్థితి ఉంది. కార్మిక వర్గ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మతోన్మాద పోకడలను ఎండ కొడుతూ కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమిస్తుంది.

ముఖ్యంగా కంపెనీలు తమ లాభాల కోసం కాంట్రాక్టు పద్ధతిలో నైపుణ్యం లేని వలస కార్మికుల్ని తీసుకొచ్చి పనులు చేయిస్తున్నాయి నైపుణ్యం లేని కార్మికుల పని చేయడం వల్ల తరచూ ప్రమాదాలు జరిగి వందల మంది మృత్యువాత పడుతున్నారు తక్కువ వేతనాలు ఇచ్చి శ్రమదోపిడికి పాల్పడుతున్నాయి వీటి గురించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని కార్మిక సంఘాల నాయకులు మండిపడుతున్నారు.

స్కీమ్ వర్కర్లపైనా కక్షే

ప్రజలకు సంక్షేమ పథకాలు చేరడంలో స్కీమ్ వర్కర్ల పాత్ర ఎంతో కీలకంగా ఉంది. దశాబ్దాలుగా పనిచేసిన స్కీమ్ వర్కర్లకు కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వట్లేదు. ఇతర సదుపాయాలు ఏవీ అమలు చేస్తున్న పరిస్థితి లేదు. కేంద్రం ద్వారా అమలవుతున్న ఐసిడిఎస్ ప్రాజెక్టును సమర్థవంతంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు ఆయాలకు కనీస వేతనాలు ఇవ్వని పరిస్థితి ఉంది ఆన్లైన్ ఆఫ్ లైన్ అనువిధానం పెంచి 36 శిక్షణలో సమావేశాలు పథకాల అమలు పేరిట తిప్పుతున్న తప్ప కనీసం టిఏ బిల్లులు కూడా ఇవ్వని పరిస్థితి ఉందని అంగన్వాడీ లాభం వ్యక్తం చేస్తున్నారు గ్యాస్ ధరలు నిత్యవసరంలందరును పెంచిన మోడీ ప్రభుత్వం చాలీచాలని బిల్లులతో అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు బాలవంతులు పిల్లలకు పౌష్టికాహారం ఎలా అందించాలని వారు ప్రశ్నిస్తున్నారు కనీస వేతనాలు పని భారం తగ్గింపు గ్యాస్ నిత్యవసర ధరలు తగ్గింపు కోసం ఇటీవల సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి ఆయాలు టీచర్లు వేలాదిగా కదం తొక్కి కేంద్రములోని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు మూడు రోజులపాటు కలెక్టరేటర్ ముట్టడించి వంటావార్పు చేసి నిరసనగలం వినిపించారు. కేంద్రం అమలు చేస్తున్న ఆరోగ్య విషయం కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాత్ర చాలా గొప్పది గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి సేవలు చేశారు గౌరవ వేతనం పేరిట కొద్దిపాటి వేతనం తప్ప కేంద్రం ఆశాలతో ఇవ్వడానికి సిద్ధపడట్లేదు. కేంద్ర అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజన పథకం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా అమలవుతుంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం స్నాక్స్ వండి పెట్టడంలో కష్టపడుతున్న కార్మికులకు గౌరవితనం ప్రొద్దున ఇస్తున్నారు నిత్యవసరాలు ఉప్పులు పప్పులు గ్యాస్ ధరలు పెరగడం వల్ల అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెడుతున్న పరుస్తున్నది వదిన విద్యార్థులు పెంచాలని కోరుతున్న కనీస వేతనాలు అమలు చేయాలని పోరాడుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గడచేవిన పడుతున్న పరిస్థితి ఉన్నది.

అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమంపట్టని కేంద్రం

అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సంక్షేమం గురించి కేంద్రానికి పట్టింపు లేదు నిర్మాణరంగం అభివృద్ధి చెందుతున్న క్రమంలో భవనిర్మాణ కార్మికుల సంఖ్య పెరుగుతుంది గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వస్తున్నారు. సంగారెడ్డి పటాన్చెరు జయరాబాద్ గజ్వేల్ నర్సాపూర్ సిద్దిపేట మెదక్ దుబ్బాక హుస్నాబాద్ వంటి ప్రాంతాలలో నిర్మాణరంగం ఉంచుకుంటుంది లక్షలాదిమంది భవన్ నిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు కనీస గుర్తింపు కార్డు కూడా లేదు వేతనాలు సంక్షేమం భద్రత పనికి విషయాలలో ఎలాంటి చట్టపరమైన అవకాశాలు ఈ కార్మికులకు లేకపోవడం విచారకరం అదేవిధంగా ఎఫ్సీఐ గోదాములు సెంట్రల్ వేర్ హౌస్ గోదాములో పనిచేసే అమాలి కార్మికులున్నారు. బిజెపి ఎనిమిదేళ్ల పాలనలో 450 గ్యాస్ ధర 1150 కి చేరింది ఒప్పులు పప్పులు కూరగాయలు బియ్యం అంటే నిత్యవసరాలు ధరలు నాలుగింతలు పెరిగాయి అసంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు అమాలి కార్మికులు కు రోజువారి వేతనాలు జరగకపోవడం వల్ల పస్తులతో కుటుంబాలను పరుస్తున్నది కేంద్రం పెంచుతున్న ధరల భారం అసంఘటితరంగా కార్మికుల్ని కుదేలు చేస్తుంది.

ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులపై పన్నులపోటు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నూతన మోటార్ వాహన చట్టం వల్ల ట్రాన్స్పోర్ట్ రంగం కుదేలైంది. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన సంగారెడ్డి సిద్దిపేట మెదక్ జిల్లాలో రవాణా రంగం విస్తరిస్తోంది. కంపెనీలు స్కూలు ఆర్టీసీ బస్సులు ఆటోలు ట్రాలీలు లారీలు డీసీఎంలు కార్లు జీపులు ట్రక్కులు ట్రావెల్స్ వాహనాలు నడిపే పరిస్థితి లేదు ఫైనాన్సుల కిస్తీలు కట్టలేక టోల్ ఫీజులు వివిధ టాక్సు కట్టలేక వాహనాలను అమ్మేసుకొని ఇతర వృత్తుల్లోకి వెళ్లే ప్రమాదం నెలకొన్నది ఇటీవల సిఐటి ఆధ్వర్యంలో సిద్దిపేట మెదక్ సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ట్రాన్స్పోర్ట్ రంగా కార్మికుల జీపు జాతకు అపూర్వ ఆదరణ లభించింది ట్రాన్స్పో రంగంలో ఉన్న కార్మికుల పెద్ద ఎత్తున కదిలారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న పన్నుల విధానాన్ని వ్యతిరేకంగా నినదించారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక విధులకు విధానాలను అనుసరిస్తుంది. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తున్న ఫలితంగా అన్ని రంగాలలోని కార్మికవర్గం తీవ్ర ఇబ్బందులకు నెట్టపడ్డాయి పడ్డారు. లేబర్ కోళ్లను రద్దు కోరుతూ కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నారు. పారిశ్రామిక రంగ, సంఘటితరంగ కార్మికులు, స్కీం వర్కర్లు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మోడీ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలకు రావాల్సిన అవసరం ఉంది. మరోపక్క మతోన్మాద విధానాలను అనుసరిస్తూ కార్మిక వర్గాన్ని చీల్చి రాజకీయంగా లబ్ది పొందేందుకు కుట్రలు చేస్తుంది. బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎండబడుతూ పోరాటాలు చేయాలి.

- జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

కార్మిక వ్యతిరేకి ప్రధాని మోడీ



ప్రధానమంత్రి మోడీ కార్మిక వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్నారు కార్మికులే కాదు అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపుతూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాడు బిజెపి ఆర్ఎస్ఎస్ మతోన్మాద పోకడల వల్ల కార్మిక వర్గం, పేదలు, మధ్యతరగతి దిగువ మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బిజెపి మతోన్మాద వైఖరిని ఎండ కొడుతూ ప్రజలందరూ సంఘటితమై పోరాడాలి. లేబర్ కోళ్లు రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాడుతుంది.

- గోపాలస్వామి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి

బీజేపీ విధానాలను ఎండగట్టడమే ధ్యేయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి
- ఈ నెల 26న జిల్లాలో సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర ఎంట్రీ
- మండలంలోని దేవక్కపల్లి గ్రామం వద్ద ఘన స్వాగతం పలుకనున్న సీపీఐ(ఎం) జిల్లా నేతలు
- 27న జిల్లా కేంద్రంలో జన చైతన్య యాత్ర బహిరంగ సభ



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సామాజిక న్యాయం పరిరక్షణే లక్ష్యంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర చేపట్టినట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి స్పష్టం చేశారు. ఈ నెల 27న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివం గార్డెన్స్‌లో జరిగే సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను రాబోయే ఎన్నికల్లో ప్రజలు తిప్పికొట్టే అవశ్యకత ఉందన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే కార్మికులు అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక చట్టాలను సాధించుకున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 39 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా రూపకల్పన చేసిందన్నారు. భారతదేశంలోని ప్రజల సంపదను దోచి అదానీ, అంబానీలకు బీజేపీ ప్రభుత్వం కట్టబెడుతోందని అసహనం వ్యక్తం చేశారు. 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను ఇప్పుడు రూ.1,200లకు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. డీజిల్, పెట్రోల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న వారిపై ఈడీ, సీబీఐలను ప్రయోగించి అక్రమ కేసులు నమోదు చేయిస్తూ బెదిరిస్తున్నారని తెలిపారు. బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో జన చైతన్య యాత్రలు నిర్వహిస్తుందని, అందులో భాగంగానే ఉత్తర తెలంగాణలో జన చైతన్య యాత్ర 23న ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమై కరీంనగర్ జిల్లాల మీదుగా 26వ తేదీన సిద్దిపేట జిల్లాలోని దేవక్కపల్లి గ్రామానికి సాయంత్రం చేరుకుంటుందన్నారు. దేవక్కపల్లి గ్రామం నుండి జన చైతన్య యాత్ర ప్రారంభమై రాజీవ్ రహదారి మీదుగా రాత్రికి జిల్లా కేంద్రానికి చేరుకుని బస చేస్తుందన్నారు. 27న జిల్లా కేంద్రంలోని శివం గార్డెన్‌లో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. జన చైతన్య యాత్రలో ప్రజా సంఘాల నాయకులు, మేధావులు, ప్రజలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జన చైతన్య యాత్రకు సమస్యలు స్వాగతం

తోటపల్లి ఆన్ లైన్ రిజార్వయర్ ఆనకట్ట దిగువన గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు 2017 డిసెంబర్ 24న శంకుస్థాపన చేశారు. సౌకర్యాల్లేక నేడు హుస్నాబాద్‌కు తరలివెళ్లింది. బెజ్జంకి, కోహెడ మండలాల్లోని గాగీల్లపూర్, రాంచంద్రపూర్, ఓబులాపూర్ గ్రామాల్లోని రైతుల వద్ద తోటపల్లి రిజార్వయర్ నిర్మాణానికి ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వం భూములు సేకరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజార్వయర్ నిర్మాణాన్ని రద్దు చేసి తోటపల్లి పెద్ద చెరువును ఆన్ లైన్ రిజార్వయర్‌గా మార్చి నిర్మాణం చేపట్టి పూర్తి చేసింది. రద్దయిన రిజార్వయర్ నిర్మాణానికి సేకరించిన భూములను కావేరీ విత్తన సంస్థ యాజమాన్యానికి అందజేసి అయా గ్రామాల రైతులకు అందించడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందని మా భూములు మాకివ్వాలని రైతులు మొరపెట్టుకుంటున్న ప్రభుత్వం కనికరిచడం లేదంటూ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. తోటపల్లి ఆన్ లైన్ రిజార్వయర్ యందు ముంపునకు గురైన కొంత మంది లద్దబండ బాధితులకు నేటికి ఆర్అండ్ఆర్ పరిహారం అందలేదు. దాచారం గ్రామంలోని 124 సర్వే నంబర్‌లో పారిశ్రామిక సంస్థల నిర్మాణం కోసం ప్రభుత్వం 386 ఎకరాల భూమిని సేకరించింది. భూములు కోల్పోతున్న ఆసలు రైతులకు పరిహారమందజేతలో అధికారులు చేతివాటం ప్రదర్శించి అన్యాయం చేస్తున్నారని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గుండారం గ్రామంలోని 204,219,476,479,512,680 సర్వే నంబర్లలో సుమారు 200 ఎకరాల భూమిని పలువురికి గత ప్రభుత్వాలు పట్టాలు అందజేసింది. పట్టాలందజేసిన లబ్ధిదారుల భూములకు నేటికి అధికారులు హద్దులు నిర్ణయించడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూడెకరాల భూ పంపిణీలో హద్దులు నిర్ణయించి మోక చూపించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని లబ్ధిదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాభివృద్ధికి మంత్రి హరీశ్ రావు రూ.15 కోట్లు నిధులు మంజూరీ చేయగా కేవలం రూ.1.5 కోట్లు నిధులు విడుదల చేశారని..విడుధల చేసిన నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించడంలో గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని త్వరితగతిన పనులు చేపట్టేల ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి ప్రజలు రాకపోకలు సాగించడానికి మండల కేంద్రం నుండి బస్ సౌకర్యంలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

భౌతికశాస్త్రం లెక్చరర్ లెఫ్టినెంట్ భవానీకి ఓయూ డాక్టరేట్





నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

కష్టపడే ఉన్నవారికి ఉన్నత స్థానం ఎప్పటికైనా లభిస్తుందని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర హబ్‌లో భౌతిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, కళాశాల ఎన్ సీసీ ఆఫీసర్‌గా పని చేస్తున్న లెఫ్టినెంట్ మచ్చభవానీ అన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబానికి చెందిన మచ్చ వెంకట దాసు సులోచనల కుమార్తెనాని చెప్పుకోవడానికి గర్వంగా ఉందన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లో తన విద్యాభ్యాసాన్ని ప్రారంభించి, ఏడవ, పదవ తరగతిలో మండల స్థాయి రాంకును తెచ్చుకున్నానని పేర్కొన్నారు. ఇంటర్మీడియేట్ లో రాష్ట్ర స్థాయి ప్రతిభా అవార్డును పొందనాని గుర్తు చేశారు. వివాహం అయినప్పటికీ తన విద్యాభ్యాసాన్ని ఆపకుండా ప్రజ్ఞాపూర్ కు చెందిన భర్త ఆడేపు నర్సింహులు, అత్త మామల సహాయంతో గజ్వేల్ డిగ్రీ కళాశాలలో చదివి కళాశాల టాపర్ గా నిలిచనన్నారు. సిద్దిపేట ప్రభుత్వ పీజీ కళాశాల లో భౌతకశాస్త్రం లో పోస్ట్ గ్రాడ్యు యేషన్ ను డిస్టింక్షన్ లో పూర్తి చేశానని తెలిపారు. 2011లోకాంట్రాక్ట్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తూనే నీట్ అర్హత సాధించి, 2013 లో ఏ పి పి యస్ సీ ద్వారా డిగ్రీ కళాశాల లెక్చరర్ గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించనని పేర్కొన్నా రు. 2014 యన్ సీ సీ శిక్షణను పూర్తి చేసుకొని బంగారు పతకాన్ని సా ధించి, సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ విధులు నిర్వహించామన్నారు. ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డ్ దక్కిచుకోవడం జరిగిందన్నారు. 2017 లో ఉస్మానియా విశ్వ విద్యాలయం లో పి హెచ్ డీ అడ్మిషన్ పొంది, సాలిడ్ కంపోసిట్ పాలిమర్ ఎలక్ట్రోలైట్ తయారీ, క్యారెక్టరిజషన్ ల పై పరిశోదనని ప్రొఫెసర్ యం. ప్రసాద్ గారి ఆధ్వర్యంలో పూర్తిచేశామన్నారు. ఈ నెల 14 న తన పి హెచ్ డీ, వైవాని భౌతిక శాస్త్ర డిపార్ట్మెంట్ నందు సమర్పించమన్నారు. ఈ సందర్భంగా తన నిర్విరామ కృషికి, పట్టుదలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, కళాశాల బృందం డాక్టర్ భవాని ని అభినందించారు. చివరగా తన ఈ విజయానికి సహాయ సహకారాన్నందించిన తన కుటుంబ సభ్యులకి, గురువు లకి, మిత్రులకి, శ్రేయోభిలాషిలకు, తోటి అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తనకు రీసెర్చ్ చేయడానికి సహరించిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి

సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ



నవతెలంగాణ - చిన్నకోడూరు


ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని, ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు ఉన్నాయని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజారాధక్రిష్ణశర్మ, చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. చిన్నకోడూరు మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నిర్వహించారు. వివిధ శాఖల అధికారులతో మండలంలో జరిగిన అభివృద్ధి పనులు, సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ రోజా శర్మ హాజరై మాట్లాడారు.... కంటి వెలుగు పథకం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా కంటి అద్దాలు, ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని, ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు ఉన్నాయని అన్నారు. మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాగించినదని అన్నారు. ఆరోగ్య లక్ష్మీ పేరుతో ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ముందుగానే తెలుసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్య లక్ష్మీ పథకం ప్రారంభించినట్లు తెలిపారు. తప్పకుండా ప్రతి మహిళ ఏవైనా సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అన్నారు. సిద్దిపేట తరహాలో చిన్నకోడూరు మండలాన్ని ప్లాస్టిక్ నిషేధంలో ముందు నిలపాలని అన్నారు. ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్ ను ఏర్పాటు చేయాలని, గ్రామంలోని మహిళా గ్రూపుల ద్వారా స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి అందుబాటులోకి తేవాలని ఎపిఎం మహిపాల్ కు సూచించారు. ప్లాస్టిక్ రహిత మండలంగా చిన్నకోడూరు మండలాన్ని ముందు ఉంచాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పాపయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంఈవో దేశీ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ లు సదానందం, కనక రాజు, రైతు బంధు జిల్లా సమితి సభ్యులు వెంకటేశం ,సీనియర్ నాయకులు మల్లేశం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవ తెలంగాణ కొండపాక

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాజీవ్ రహదారి తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుక్కునూరుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన సింగోజి అంజయ్య(59) ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లి కార్పెంటర్ వృత్తి కొనసాగిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి హైదరాబాద్ నుండి తిరిగి తన స్వగ్రామానికి బస్సులో బయలుదేరాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత తమ గ్రామ శివారులో బస్సు దిగి ఇంటికి వెళుతుండగా వెనుక నుండి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఆర్విఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా దగ్గర నూతనంగా నిర్మిస్తున్న సమాఖాన స్లాబ్ పనులను కమిటీ సభ్యులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాణిక్ రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం నిధులను కేటాయించడంతోపాటు శరవేగంగా అభివృద్ధి పనులను చేపడుతున్నారన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువా పుల మాలతో సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహిఉద్దీన్, గొరేమియ సికందర్, మొహమ్మద్ అలి, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన నాగిరెడ్డి మాతృమూర్తి ఇటీవలే మృతి చెందింది. ఈ విషయం తెల్సుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి బుధవారం మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని అందించారు. ఆయనతోపాటు జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలి, నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామావత్ రాంసింగ్, కృష్ణాపూర్ సర్పంచ్ కృష్ణ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు భూం రెడ్డి, దడే పండరి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సెయింట్ జాన్స్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలోని సెయింట్ జాన్స్ హైస్కూల్ 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నేత, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆయన్ను ఘనంగా సన్మానించడం జరిగింది. దిగ్విజయంగా 18 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బసంతపూర్ పెంటారెడ్డి మృతి



(ఫైల్)

నవతెలంగాణ-న్యాల్‌కల్

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బి.శ్రీనివాస్‌రెడ్డి తండ్రి బిరేదర్ పెంటారెడ్డి (75) బసంతపూర్ గ్రామంలో బుధవారం మృతి చెందారు. కాగా ఆయన మృతి తీరని లోటు అని పలువురు నాయకులు తీవ్ర సంతాప వ్యక్తం చేశారు. పెంటారెడ్డి మృతి పట్ల టీపీసీసీ నాయకులు వై. నరోత్తం, వివిధ మండలాల అధ్యక్షులు సంతాపం వ్యక్తం చేశారు. కాగా బసంతపూర్‌లో నిర్వహించిన ఆయన అంతిమ యాత్రలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీనియర్ నాయకులు మిర్జాపూర్ (ఎన్) భాస్కర్ రెడ్డి, శివాజీ పాటిల్, హనుమంతరావు పాటిల్, గిరిధర్ రెడ్డి, ముంగి నరసింహారెడ్డి, జగన్నాథ్ రెడ్డి, ముంగి శ్రీనివాస్ రెడ్డి , మెటల్ కుంట తిరుపతి రెడ్డి, గ్రామస్తులు అబ్బాస్, మండల కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అశ్రునివాలి అర్పించారు.



ప్రతీ ఒక్కరూ సంతోషంగా ఉండాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

నూతన శుభకృత్ నామ నూతన సంవత్సరంలో ప్రతీ ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని గంగ్వార్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కాగా మండలంలోని రేజింతల్‌లో యువకులు కాషాయం జెండా ఎగురవేసి ఉగాది వేడుకలు జరిపారు. రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో, రాఘవపూర్ సరస్వతి పంచవటి ఆలయంలో ఉగాది సందర్భంగా భక్తుల తాకిడి పెరిగింది. ఈ కార్యక్రమాల్లో బీరప్ప, మల్లారెడ్డి, బి.విష్ణు, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, పాండు, శివరాజ్, సంగమేష్, కె .బసు, మల్లేష్, యువకులు పాల్గొన్నారు.



పేద ముస్లింలకు రంజాన్ పండుగ సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-సదాశివపేట

కీర్తిశేషులు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సి. హెచ్ శమంతమ్మ నరసింహగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె కుమారుడు గీతా కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ పండుగ ఉపవాస దీక్షలు పురస్కరించుకొని నిత్యవసర వస్తువులు అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మీయ శీనన్న మిత్రబృందం మాజీ కౌన్సిలర్ జయరామ్ గౌడ్, రాజిరెడ్డి, నర్సింలు, హర్షత్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



ఊట్ల యువకులకు వాలీబాల్ కిట్ పంపిణీ

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఓట్ల గ్రామానికి చెందిన యువజనులకు బుధవారం ఎస్ఎంఆర్ యువసేన ప్రతినిధులు వాలీబాల్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువకులు ఎస్ఎంఆర్ ప్రతినిధులకు, బీఆర్ఎస్ నేత చిట్కుల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నీలం మధు ముదిరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజనులు, పలువురు స్థానిక ఎస్ఎంఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెట్టుకు వేలాడుతూ.. వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-వట్‌పల్లి

పంట చేను చూసేందుకు వెళ్తున్న రైతుకు.. పక్కనే ఉన్న ఓ చెట్టుకు మృతదేహం వేలాడుతూ కనిపించిన ఘటన వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ రైతు తన జొన్న పంట చూసేందుకు వెళ్తుండగా.. మేడికుంద శివారు బ్రిడ్జి సమీపంలో గల అల్లాదుర్గం రహ దారి పక్కనే దట్టమైన పొదలో చెట్టుకు ఉరే సుకుని ఓ వ్యక్తి మృతదేహం వేళాడుతూ కనిపించింది. అతడు వెంటనే ఈ విష యాన్ని సర్పంచ్, ఇతరులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం అందిం చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కిందికి దించి చూసిన ప్పటికీ.. మృతుడికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియరాలేదు. కాగా మృతుడు ఈ పరిసర గ్రామాలకు చెందిన వ్యక్తి కాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే అతడినిక ఎక్కడైనా హత్య చేసి ఈ ప్రాంతానికి తీసుకు వచ్చి చెట్టు కొమ్మకు కట్టడం జరిగిందా? లేక తానే ఆత్మహత్య చేసుకున్నాడా? అనే ది తెలియరాలేదు. చెట్టు కొమ్మకు మాత్రం ఒక టవల్ కట్టి ఉండగా.. తన పంచ తోనే తాను కొమ్మకు, మెడకు కట్టుకొని ఉన్నట్లు కనిపిస్తుండడం పలు అనుమానా లకు తావిస్తోందని స్థానికులు చెబుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

తాగు, సాగు నీటికి ఇబ్బందుల్లేవ్

సకాలంలో వర్షాలు పడతాయి.. ఉగాది శ్రవణంలో పురోహితులు











నవతెలంగాణ-ఝరాసంగం

శోభకృత్ నూతన సంవత్సరంలో సాగు, తాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని ఉగాది పంచాంగ శ్రవణంలో పురోహితులు తెలిపారు. ఈ యేడు వర్షాలు సకాలంలో కురుస్తాయని.. రైతులు ఆందోళన చెందొవద్దన్నారు.

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ చైర్మెన్ నీలా వెంకటేశం, ఆలయ కార్యనిర్వాహణ అధికారులు ప్రధా న అర్చకులతో పంచాంగ శ్రవణం చేపట్టారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన ంగా స్వాగతం పలికారు. పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొని పచ్చడను శ్రవించారు.మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బొంగుల జగదీశ్వర్, మాజీ మండల అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్, ఆలయ ధర్మకర్తలు లక్ష్మయ్య, సంగన్న, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా శ్రీ రుక్మిణి పాండురంగ మందిరం జహీరాబాద్‌లో వేద బ్రాహ్మణులతో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు పచ్చడ వితరణ చేశారు. పట్టణ పురోహితులు వెంకట్ జోషి పంచాంగ శ్రవణం చేస్తూ.. శోభాకృత్ నామ సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడతాయని, నీళ్లు పుష్కలంగా ఉంటాయని తాగునీరుకు సాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. సరిహద్దు దేశాలతో యుద్ధాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బెజుగం రాజగోపాల్, నామ రవి కిరణ్, కోశాధికారి అల్లాడి కృష్ణ, ఉపాధ్యక్షులు మడిశెట్టి శ్రీనివాస్, కర్ణకోటి బాలచందర్, సహకార దర్శులు తులసీదాస్ గుప్తా, హద్దునూర్ చంద్రశేఖర్,గంటాజి రాజగోపాల్, ఆర్య వైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలోని శ్రీ సంగమేశ్వర మందిరంలో పూజారి బి.ఎన్.శంకరరావు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని చేపట్టి.. వివిధ రాశుల ఫలితాలను తెలియజేశారు. అనంతరం ఆలయ భజన భక్త బృందం ఆధ్వర్యంలో శంకరావును శాలువా, పూల దండలతో సన్మానించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి మోహన రావు, బి.ఎన్ నారాయణరావు, మారేపల్లి శివకుమార్ చిన్న, మునిగి మల్లేశం, సుధాకర్, సుబ్రహ్మణ్యం, మణికంత, పరమేష్, రుద్రప్ప, ప్రభు, రామ్ రెడ్డి, శరభయ్య, వెంకటేశం, విజయ్‌కుమార్, శ్రీకాంత్ తదితర భక్త బృందం పాల్గొన్నారు.

పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిరంలో శ్రీ శుభకృత్ నామ సంవత్సర సందర్భంగా వంచాంగ శ్రవణం వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్,కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మందిరం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మంజీరా రైతు సమైక్య కార్యాలయంలో..

పట్టణ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర మంజీర సమైక్య కార్యాలయంలో తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఉగాది శోభకృత్ నామ సంవత్సరాదిని పురస్కరించుకొని మహేష్ పంతులు పంచాంగ శ్రవణం ద్వారా రైతుల పండించే వివిధ పంటలపై వివిధ రాశులపై ఫలితాలను తెలిపారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. రైతు సమైక్య అధ్యక్షులు ముందుగా రైతు సోదరులందరికీ ఉగాది శుభకృత సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతు సోదరుల ందరూ సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటున్నామన్నారు. రైతు సంఘం నాయకులు సంగ్ శెట్టి, రవీందర్, వెంకట్రావు, మహేష్ కుమార్, శశిధర్, సంగన్న, శేఖర్,శ్రీనివాస్ రెడ్డి, నిజం పాల్గొన్నారు.

మనూర్ : మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించి.. తెలుగు కొత్త పంచాంగ శ్రవణం చేశారు. ముందుగా సాంప్రదాయ పద్ధతిలో హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆనంతరం వ్యవసాయ పంటల సాగు చేసే విధానం పైనా.. అన్ని రకాల పంటల సాగుకు అనువైన విషయాలను వెల్లడించారు.



పలు కుటుంబాలకు జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మీర్‌ఖాన్‌పేట్ గ్రామానికి చెందిన నీరుడి బాలయ్య సతీమణి దేవమ్మ అకస్మాత్తుగా మృతి చెందగా.. విషయం తెలుసుకున్న కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి బుధవారం దేవమ్మ మృతదేహానికి నివాళ్లర్పించి.. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన కల్హేర్ మండల కేవీపీఎస్ ఉపాధ్యక్షుడు బేగరి అబ్రహాంను ఇటీవలే ప్రమాదవశాత్తు పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. ఈ విషయం తెలుసుకుని ఆయన ఇంటికి వెళ్లి జెడ్పీటీసీ పరామర్శించారు. అక్కడి నుంచే ప్రభుత్వ వైద్యుడితో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట సర్పంచ్ నీరుడి భాగ్యలక్ష్మి రవి, ఉప సర్పంచ్ శివరాంపల్లి లక్ష్మీ భూమయ్య, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎన్‌యాకోబు, వార్డు మెంబర్, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు నాందేవ్ పాల్గొన్నారు.



నీలం మధుకు గడ్డపోతారం నేతల సన్మానం

నవతెలంగాణ-జిన్నారం

తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా గడ్డపోతారం ఎస్ఎంఆర్ యువసేన ప్రతినిధులు బుధవారం బీఆర్ఎస్ నేత, చిట్కుల్ గ్రామప ంచాయతీ సర్పంచ్ నీలం మధు ముదిరాజును ప్రత్యేకంగా కలిశారు. శాలువాతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం నార బోయిన శ్రీనివాస్‌బృందం, ఎస్ఎంఆర్ యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

రంజాన్ పండగకు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తాం



నవతెలంగాణ-జహీరాబాద్

రంజాన్ పండుగకు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని.. మైనార్టీ సహోదరులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ముస్లిం సోద రులు ఎంతో పవిత్రంగా జరుపుకొనే రంజాన్‌కు ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో అన్ని పండుగల నిర్వహణకు ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నదని.. అందులో భాగంగానే ప్రతీ సంవత్సరం రంజాన్‌కు ముస్లీం సోదరులు ఎలాంటి అసౌ కర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. మసీదుల వద్ద రోడ్ల మరమ్మతులు, పరిసరాల పరిశుభ్రత, లైటింగ్ వంటి అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశిం చారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. రంజాన్ ముగిసే వరకు మసీదుల వద్ద ఇబ్బ ందులు లేకుండా శానిటేషన్ పనులు పర్యవేక్షించాలని ఆదేంచారు. ఈ సమావేశంలో డీఎస్పీవీ రఘు ఆయ శాఖల అధికారులు, నాయకులు, మజీద్ కమిటీ సభ్యులు, మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా సౌకర్యాలు కల్పించండి



నవతెలంగాణ-నారాయణఖేడ్

ప్రపంచ వ్యాప్తంగా మరో రెండు రోజుల్లో రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఖేడ్ పట్టణంలోని ముస్లింల ప్రార్థనా మందిరాలైన అన్ని మసీదుల పరిసర ప్రాంతాల్లో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ పర్సన్ రూబీనా నజీబ్‌కు బుధవారం ఎంఐఎం ఖేడ్ ప్రధాన కార్యదర్శి ముహీద్ పటేల్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వార్డుల్లో వీధి లైట్లు, పారిశుధ్యం, ముఖ్యంగా మంచి నీటి సౌకర్యం కల్పిం చాలని, మురుగు నీటి కాలువలు ఎప్పటి కప్పుడు శుభ్ర పర చటం, మసీదులకు మంచి నీటిని సరఫరా చేయటం వం టివి సకాలంలో చేయాలని.. దోమల నివారణకు చర్య లు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా ఏడాది క్రితం టీయూ ఎస్ ఐడీసి కార్పొరేషన్ కింద ముస్లిం స్మశాన వాటికకు డబ్బులు మంజూరైన నేపథ్యంలో.. ప్రహరీ గోడ త్వరలో పూర్తి చేయాలన్నారు. రంజాన్ పండుగ రోజు ఈద్గా దగ్గర మంచి నీరు, పండల్ (టెన్ట్) ఏర్పాటు చేయాలని కోరారు. ఆయనతో పాటుఎంఐఎం యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పుల శ్రీనివాస్‌కు నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన దళిత రత్న ఏర్పుల శ్రీనివాస్‌ను పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఢిల్లీ, డైమండ్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ యొక్క జాతీయ ఎక్సలెన్స్ అవార్డు వరించింది. ఈ మేరకు త్యాగరాయ గానసభ హైదరాబాదులో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు రాజేష్ నాథ్రాథోరే, మిస్ ఇండియా మోడల్ డాక్టర్ సుధాజాయిన్ చేతుల మీదుగా ఏర్పుల శ్రీనివాస్‌కు డైమండ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ తరపున నేషనల్ ఎక్సలెన్స్ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును తనను ప్రోత్సహించిన ప్రతీ ఒక్కరితో పాటు కుటుంబ సభ్యులకు, సామాజిక సేవా పరమైన కార్యక్రమాల నిర్వహణలో కర్తవ్యోన్ముకులుగా కదిలించిన అందరికీ అంకితమిస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ రచనల స్ఫూర్తిగా విద్యార్థి దశ నుంచే ఆల్ ఇండియా సమతా సైనిక్‌దళ్ సంఘం ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ.. దళిత ఉద్యమాలకు, వారి హక్కుల కోసం సామాజిక ఉద్యమాలు నిర్వహించినట్లు గుర్తుచేశారు. ఈ కోణంలోని దళితరత్న అవార్డు, ఉత్తమ యువజన సేవా కార్యక్రమాల నిర్వహించినందుకు గాను ఉత్తమ యువజన అవార్డు, జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ద్వారా తిరుపతిలోని అంబేద్కర్ జాతీయ అవార్డు, అంతర్జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ద్వారా ఢిల్లీలోని ఉత్తమ భారత పౌరుడు అవార్డులు రావడం జరిగిందన్నారు. సామాజిక సేవ కోణంలో,ప్రజలను చైతన్య పరచడం, ప్రజా సంబంధిత కార్యక్రమాల నిర్వహణ అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రస్తుతం జాతీయ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఢిల్లీ వారు జాతీయ అధ్యక్షులు రాజేష్ నాథ్ రాథోరే,వి ఎస్ ఇండియా డాక్టర్,సుధాజైన్ చేతుల మీదుగా డైమండ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ జాతీయ ఎక్సలెన్స్ అవార్డును తనకు అందించి సన్మానించడంతో బాధ్యత మరింతగా పెరిగిందన్నారు.భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో దళిత ఉద్యమాలకు శ్రీకారం చుడతానని.. ప్రజా హక్కుల కోసం న్యాయపర పోరాటాలు చేస్తానన్నారు. రాష్ట్ర స్థాయిలో గడిచిన ఐదు పర్యాయాలుగా గురుతరమైన బాధ్యతతో సామాజికపరమైన కార్యక్రమాలు నిర్వహించే అవకాశం కలగడం సంతోషంగా ఉందన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో నూతన విద్యా విధానాన్ని తిప్పికొడదాం



నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానాన్ని భగత్‌సింగ్ స్ఫూర్తితో తిప్పికొడదాం అని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి అతిమేల మాణిక్యం అన్నారు. భగత్‌సింగ్ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎస్పీ ఆఫీస్ నుండి ఐబి వరకు 2 కే రన్ నిర్వహించి.. భగత్‌సింగ్ చిత్రపటాన్ని చేతబట్టి నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. స్వాతంత్రోద్యమంలో ఉవ్వెత్తున పోరాటాలు చేస్తూ బ్రిటీష్ గుండెల్లో రైలు పరిగెత్తించిన విప్లవ యువకెరటం భగత్ సింగ్ అని అన్నారు. భగత్ సింగ్ చేసిన త్యాగం మరువలేనిదని.. 23 ఏండ్లకే స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యను ముద్దాడాడని కొనియాడారు. విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యావ్యతిరేక విధానాలను భగత్‌సింగ్ స్ఫూర్తితో తిప్పికొట్టడానికి ఉద్యమాలు చేయక తప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే విధంగా ఉందన్నారు. విద్యార్థులు ఐక్యమై నూతన విద్యా విధానం రద్దు చేసే వరకు పోరాటాలు నిర్వహించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు. అద్దె భవనంలో కొనసాగుతున్న కళాశాల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి ఇవ్వాలన్నారు. పెంచిన మెస్ చార్జీలు అమలు చేయాలని కళాశాల హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ప్యాకెట్ మనీ వెంటనే ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, సాక్షి, నాయకులు సతీష్, శీను, ప్రవీణ్ కుమార్, శివ సచిన్, కృష్ణ, అరుణ్ తదితరులు ఉన్నారు.

కలశ యాత్రలో పాల్గొన్న కౌన్సిలర్ చంద్రారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలో 'మా అంబి మహిళా సేవా సమితి' ఆధ్వర్యంలో బీహార్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన మహిళలు బుధవారం భక్తిశ్రద్ధలతో కలశ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మహిళలతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో నివసించే ఇతర రాష్ట్రాల ప్రజల ఆచార సాంప్రదాయాలను గౌరవిస్తామన్నారు. మహిళలు కలశ యాత్రను ప్రతియేడు భక్తిశ్రద్ధలతో ఆనవాయితీగా నిర్వహిం చడం గొప్ప విషయమన్నారు. మహిళలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. యాత్ర అనంతరం స్థానిక దుర్గామాత ఆలయంలో మహిళలతో కలిసి కౌన్సిలర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు కౌన్సిలర్ చంద్రారెడ్డిని, స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటయ్య, దిననాథ్ , జె.జె. సింగ్, రాజారాం, దుర్గవతి దేవి, ప్రేమ్ శీల, ప్రమీల దేవి, శ్రీమన్నారాయణ, చంద్రశేఖర్, ప్రియాంక, గీత, నవీన్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, స్థానికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కేంద్రం నిర్లక్ష్యం వీడాలి

- పార్లమెంట్‌లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి...
- 23వ రోజుకు మాదిగల సంగ్రామ పాదయాత్ర



నవతెలంగాణ-గుమ్మడిదల

ఎస్సీ వర్గీకరణ బిల్లు పై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని.. లేని యెడల బీజేపీపై యుద్ధం తప్పదని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివకుమార్ మాదిగ అన్నారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో ఫిబ్రవరి 28న జహీరాబాద్ పట్టణ కేంద్రంలో మొదలైన మాదిగల సంగ్రామ పాదయాత్ర బుధవారం గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చేరుకున్నది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ సమన్వయం చేశారు. అనంతరం భైరపోగు శివకుమార్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మీద బీజేపీ మొండి వైఖరిని నిరసిస్తూ మాదిగల సంగ్రామ పాదయాత్రలు జరిగితున్నాయన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు 28 ఏళ్లుగా మద్దతు తెలుపుతున్న బీజేపీ.. దేశంలో అధికారంలోకి రాగానే దాన్ని పక్కన పెట్టిందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పై మాదిగలంతా తిరుగుబాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు బిజెపి ప్రభుత్వంపై తిరగబడితే ఆ పార్టీ భూస్థాపితం అవుతుందన్నారు. ఏప్రిల్ 4న జరిగే చలో హైదరాబాద్-ముంబై జాతీయ రహదారి దిగ్బంధానికి మాదిగలు, ఉపకులాలు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, ఎర్రోళ పోచయ్య, దనోల్ల రాజు, ఎర్రోళ్ల, మధు, మహిపాల్, దనోల్ల మధు, దానోల్ల రాజు,పెదంగల్ల యాదిగిరి, పెదంగళ్ల మహేష్, బిక్షపతి, ఎర్‌ఆ నందు, తదితరులు పాల్గొన్నారు.


రైతు సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలోని నూతన గ్రామ రైతు సంఘ కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారోత్సవం చేసింది. అధ్యక్షులు పోచుగారి మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డిల ఆధ్వర్యంలో ఈ ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా యాడారం సంజీవరెడ్డి, కావలి ఆనంద్, కుంటి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా సప్పటి భాస్కర్, సహాయ కార్యదర్శులుగా ముత్యాల రంగారెడ్డి, బోయ మోహన్,బుచ్చగారి బాల్‌రెడ్డి, కోశాధికారిగా అమ్మగారి సదానంద రెడ్డి, ప్రచార కార్య దర్శులుగా గౌడెల్లి రామిరెడ్డి, కాలకంటి కిష్టారెడ్డి, పాల సత్తయ్య, సంయుక్త కార్యదర్శిగా సంఘం తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా పెంటారెడ్డి,శ్రీకాంత్, రాజు, బలరాంరెడ్డి, కృష్ణ, వై లింగారెడ్డి, ఉషన్న నర్సింలు, ఆంజనేయులు, తెలు రాజు ప్రభాకర్ రెడ్డి,సారా భాస్కర్ గౌడ్, కొత్త విభీషణ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సమైక్య మాజీ అధ్యక్షులు మంద బలరాంరెడ్డి, రైతు సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
గురువారం 23 మార్చి 2023





చికెన్ ధరలు (కే.జీ)

ఫారంటు	- రూ. 85
రిటైల్	- రూ. 107
విత్‌స్కిన్	- రూ. 155
స్కిన్‌లెస్	- రూ. 177

భగలాముఖి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన నీలం మధు



నవతెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేటలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భగలాముఖి దేవాలయంలో బుధవారం పటాన్‌చెరువు నియోజకవర్గ పరిధిలోని చిట్కుల్ గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు నీలం మధు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు చిన్న గొట్టిముకుల సమీపంలోని చాకరి మెంట్ల సహకార అంజనేయ స్వామి దేవాలయంలో నీలం మధు ఉగాది పండగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శివంపేట గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

కూచాద్రి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



నవతెలంగాణ-హవెలిఘనపూర్

తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా శోభకృత్ నామ సంవత్సరం పర్వదిన సందర్భంగా హావేలి ఘనపూర్ మండలం కూచన్‌పల్లి గ్రామంలో గల ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం కూచాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి కుటుంభ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన ఎమ్మెల్సీకి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి దర్శనం చేయించారు. అనంతరం ఎంపీపీ నారాయణరెడ్డి పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీతో పాటు గ్రామ సర్పంచ్ దేవగౌడ్, ఉప సర్పంచ్ బయన్న గ్రామ కమిటీ అధ్యక్షులు తోగిట మల్లయ్య, వార్డ్ సభ్యులు యాదగిరి, గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు, భక్తులు, తదితరు ఉన్నారు.

ఉగాది పచ్చడి పంపిణీ



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ ఎన్జీవో కాలనీలో బుధవారం ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. అనంతరం ఒకరికి ఒకరు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆనంద్ కుమార్, చెన్నయ్య, కిరణ్ , గోపాల్ రెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

తుక్కాపూర్‌లో సీతమ్మ ఆలయానికి బండ్ల ఊరేగింపు



నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సీతమ్మ ఆలయానికి బండ్ల ఊరేగింపు బుధవారం ఘనంగా జరిగింది. ఊరేగింపులో భాగంగా ఆయిలి నాగయ్య ఎడ్ల బండి కట్టి డప్పు వాయిద్యాల మధ్య ఆలయం చుట్టు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఇందులో శివసత్తుల విన్యాసాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాధవి శ్రీశైలం ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు సిద్ధప్ప రవీందర్ విశ్వపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

9.10 గంటల్లో ఖురాన్ గ్రంథ పఠనం

విద్యార్థికి ఘనంగా సన్మానించిన మదర్స, ముస్లిం సోదరులు



నవతెలంగాణ-నిజాంపేట

ఐదు రోజుల్లో పూర్తి చేయాల్సిన దివ్య ఖురాన్ గ్రంథాన్ని, దానికి భిన్నంగా మదర్సాలో ఉన్న యువకుడు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నోటికి (చూడకుండా) 9 గంటల పది నిమిషాల్లో చదవడం విశేషం. ఈ మేరకు మండల కేంద్రంలోని దారుల్ ఉలుమ్ హాలీమియ ఉర్దూ మీడియం పాఠశాలలో బుధవారం మదర్సాలో జనాబ్ అన్వర్ సాబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివ్య ఖురాన్ గ్రంధాన్ని మహమ్మద్ దిల్షాద్ చూడకుండా చదివి తోటి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచాడు. ఈ సందర్భంగా జనాబ్ అన్వర్ సాబ్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులోనే దివ్య ఖురాన్ గ్రంధాన్ని చూడకుండా చదవడం గొప్ప విశేషమని కొనియాడారు. అనంతరం విద్యార్థికి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ అజీజ్, మహమ్మద్ తల్హా, అబ్దుల్ రబ్, మైనోద్దీన్, మహమ్మద్ ఇక్బాల్, ఖాజా మోహినోద్దిన్, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి ప్రజాప్రతినిధుల సన్మానం



నవతెలంగాణ-కొల్చారం

ఇటీవల నూతనంగా మెదక్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన దొంతి నరేష్ గౌడ్, ఎర్ర ప్రసాద్ లను బుధవారం కొల్చారం మండల ప్రజా ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై కలిసికట్టుగా ఉంటూ తమ వంతు కృషి చేస్తామన్నారు. అలాగే పత్రికలు సమాజ సేవకు అంకితమై ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమా రాజా గౌడ్, ఎంపిటిసి అరుణ కృష్ణాగౌడ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మెన్ శేఖర్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, సంగమేశ్వర, బీజేపీ ఐటి సెల్ కన్వీనర్ భాస్కర్, ప్రవీణ్, ఆనంద్, ఉపేందర్ గౌడ్, భాస్కర్ గౌడ్, కిరణ్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, రాజేందర్ గౌడ్, జర్నలిస్టులు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఆలయాల్లో బండ్ల ఊరేగింపు

నవతెలంగాణ-టేక్మాల్

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని దుబ్బగట్టు వెంకటేశ్వర శ్రీ రామలింగేశ్వర ఆలయాల్లో బండ్ల ఊరేగింపును ఊరేగించారు. మండల పరిధిలోని ధనురా శివారు ఆవరణలో గల వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించే జాతరలో ఐదు రోజులపాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఉత్సవాలను, బండ్లను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేస్తారు. నాలుగు గ్రామాల సరిహద్దులో ఉండడం ఈ ఆలయం ప్రత్యేకత. అన్ని గ్రామాలకు సమాన దూరంలో వెలసిన దుబ్బగట్టు వెంకటేశ్వర ఆలయంలో స్వామివారు భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తారని విశ్వసిస్తారు. ఉత్తర తిరుపతిగా ఈ వెంకటేశ్వర ఆలయం ప్రసిద్దిగాంచింది.

ఘనంగా ఉగాది వేడుకలు

- అంబరాన్నంటిన సంబరాలు
- ఘనంగా బండ్ల ఊరేగింపు
- ఆలయాల్లో పంచాంగ శ్రవణం









నవతెలంగాణ-నర్సాపూర్

నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఉగాది పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పవిత్రమైన ఉగాది పండగ సందర్భంగా ప్రజలు వారి వారి ఇండ్లలో తీపి వంటకాలను వండుకున్నారు. ప్రత్యేకంగా తయారుచేసిన షడ్రుచులతో కూడిన పచ్చడిని సేవించి, తోటి వారికి అందజేశారు. ఉగాది పండుగ సందర్భంగా ఆయా గ్రామాలలోని దేవాలయాల వద్ద వేద పండితులు పంచాంగ శ్రవణం గావించారు. నర్సాపూర్ పట్టణంలోని ఆదిలక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో సాయంత్రం వేద పండితులు హరి ప్రసాద్ శర్మ ప్రజలకు పంచాంగ శ్రవణం గావించారు. కార్యక్రమానికి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌తో పాటు ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రజలు ఉగాది పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయాల్లో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దశంకరంపేటలోని రామాలయంలో మహేష్ శర్మ పంచాంగ శ్రవణం గావించారు. గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. పేటలోని దుర్గాభవాని మందిరం చుట్టూ బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎద్దుల బండ్లను చీరలు రవికలు, మామిడి, వేప తోరణాలతో అందంగా అలంకరించి దుర్గాభవాని మందిరం. కొండలరాయుని గుడి పోచమ్మ దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. భాజా భజంత్రీలతో బండ్ల ఊరేగింపు నిర్వహించగా యువత నృత్యాలు చేస్తూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, రామాలయ కమిటీ చైర్మన్ గుజ్జర్ కనకరాజు, ఎంపీటీసీ వీణ, సుభాష్ గౌడ్, గ్రామ పెద్దలు దాదిగారి గంగాధర్, రాగం సిద్దేశ్వర్, శ్రీనివాస్ కృష్ణారెడ్డి గంగారెడ్డి, అనిల్ కుమార్, కందుకూరి నరసింలు, గజవాడ రాఘవులు, సర్వేశ్వర్, కందుకూరి, రవీందర్ మల్లేశం, పడాల రవి అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో సైతం పంచాంగ శ్రవణం, బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. పేట ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టారు.

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో బుధవారం "శోభకృత్ నామ" నూతన సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా లక్ష్మణ శాస్త్రి పంచాంగ శ్రవణం గావించారు. లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం పంటలు సమృద్ధిగా పండుతాయని, వర్షాలు కూడా పుష్కలంగా కురుస్తాయన్నారు. గ్రామంలోని ప్రముఖుల పేర్ల పైన తిథి నక్షత్రాలు జాతకాలు చూసి చెప్పారు. గ్రామంలో బొడ్రాయి "సారు గమ్మల" విగ్రహాలను నెలకొల్పాలని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గేరి గంటి లక్ష్మీనరసింలు, చీకోటి వెంకటేశం, పిఎసిఎస్ చైర్మన్ పప్పుల బాపిరెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై.వెంకటేశం, తాడెం కొమురయ్య, నాయిని మల్లేశం, తాడెం సత్తయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతేకాకుండా మండల పరిధిలోని నార్సింగి మల్లంపేట తదితర గ్రామాల్లో జాతర నిర్వహించారు. ఉగాదిని పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో పచ్చడితోపాటు తీపి వంటకాలు చేసుకొని ప్రజలు సంబురంగా ఉగాది పండుగను నిర్వహించుకున్నారు.

జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో జరుగుతున్న బర్మా స్వామి జాతర మహోత్సవాలలో బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బర్మా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు . జాతర ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డిని నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మండల టీఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్, నాయకులు చింత స్వామి, కొడకంచి శ్రీనివాస్, మారుతి, మల్లేష్, ఆంజనేయులు, మధు, శ్రీశైలం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడానైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే టోర్నమెంట్



నవతెలంగాణ-సంగారెడ్డి

యువతలో ఉన్న క్రీడనైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే పట్నమాణిక్యం ఫౌండేషన్ ద్వారా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం అన్నారు. పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్‌లో 32 టీములు తలపడగ విన్నర్ ప్రైస్ సంగారెడ్డి జట్టు గెలుపొందగా, రన్నర్ ప్రైస్ సదాశివపేట్ జట్టు గెలుపొందింది. పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా విన్నర్ ప్రైస్ లక్ష రూపాయలు, రన్నర్ ప్రైస్ 50 వేల రూపాయలు బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ యువకుల్లో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికితీయడం కోసం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఫుట్బాల్, బాస్కెట్బాల్, అన్ని క్రీడలకు ప్రాధ్యానత ఇస్తూ మరిన్ని కార్యక్రమాలు పట్నం మాణిక్యం ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తామన్నారు. ఈ టోర్నమెంట్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగా నర్సరీ ఎండి ఐసి మోహన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు బీరా యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రేమానందం, పీఏసీఎస్ చైర్మన్ మల్కాపూర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శోభకృత్ నామ సంవత్సరానికి స్వాగతం



ఘనంగా ఉగాది తెలుగు నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-మర్కుక్ : శుభనామ సంవత్సరానికి వీడుకోలు తెలుపుతూ శోభకృత్ నామ తెలుగు సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ, షడ్రుచులతో పచ్చడిని తయారుచేసి వారి, వారి ఇష్ట దైవాలకు నైవేద్యాలను సమర్పించి, మొక్కులు చెల్లించు కున్నారు. శోభకృత్‌నామ సంవత్సరంలో అందరూ సుఖశాంతులతో జీవనం కొనసాగాలని ప్రజలు వారి వారి ఇష్టదేవతలను పూజించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉగాది శోభకృత్ నామ సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామాలలో పురోహితులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు.

వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో నూతన పంచాంగం ఆవిష్కరణ



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక వైశ్య భవనంలో వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర పంచాంగాన్ని మంగళవారం సాయంత్రం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 25 సంవత్సరాలుగా వాసవి క్లబ్ సిద్దిపేట ద్వారా వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు గంప కృష్ణమూర్తి, యాద శ్రీనివాస్, రీజనల్ చైర్మెన్ పుల్లూరి శివకుమార్, జిల్లా నాయకులు మంకల నవీన్ కుమార్, నేతి వేణు కుమార్, జోన్ చైర్మెన్‌లు మంకాల శ్రీనివాస్, సోమ వనజ, వాసవి క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్ర ప్రసాద్, కృష్ణవేణి, ఆర్వపల్లి హారికిరణ్, కార్యదర్శులు చకిలం రవి, కొమురవెల్లి కల్పన, క్లబ్ నాయకులు జైన సత్యం, కొండురి మహేష్, వేణు, చొక్కారపు శ్రీధర్, భూమిరాజ్, అయిత శంకర్, మరియాల వీరేశం, జూలురీ శ్రీనివాస్, మంకాల సుప్రీయ, మంకాల సంతోష్, తిమిశెట్టి వీరేశం, ఇల్లెందుల నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-సిద్దిపేట : 36వ జాతీయస్థాయి సబ్ జూనియర్ తైక్వాండో ఛాంపియన్షిప్‌కు సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ విద్యార్థులు జి.వేదాక్షరి, కె.చరణ్ దీప్ ఎంపికైనట్లు తైక్వాండో జిల్లా కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా తైక్వాండ గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణ శర్మ, జిల్లా తైక్వాండో ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్‌ను మర్యాదపూర్వకలుగా, విద్యార్థులను వారు అభినందించారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 25 -27 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని కటక్‌లో జరిగే ఈ ఛాంపియన్షిప్‌లో తెలంగాణ నుంచి పాల్గొంటున్నట్లు తెలిపారు.

జూదరుల పట్టివేత

నవతెలంగాణ-బెజ్జంకి : మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ శివారులో ఆరుగురు జూదరులను పట్టుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ ప్రవీణ్ రాజ్ బుధవారం తెలిపారు. ముత్తన్నపేట గ్రామ శివారులో పలువురు జూదం ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి జూదర స్థావరంపై మంగళవారం సాయంత్రం దాడి చేసి, ఆరుగురు జూదరులను పట్టుకుని రూ.14,780 నగదు స్వాదీనం చేసుకుని సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు. మరో ఇద్దరు జూదరులు పరారయ్యారని, వారి వివరాలను సేకరిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- కోటమ్మ దేవాలయం దగ్గర షెడ్డుకు భూమి పూజ





నవతెలంగాణ-పెద్దశంకరంపేట

కోటమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని బూర్గుపల్లి సర్పంచ్ సరిత మల్లేశం అన్నారు. బుధవారం గ్రామంలోని కోటమ్మ ఆలయం వద్ద రూ.10లక్షలతో ఎస్‌డిఎఫ్ నిధులతో మంజూరైన షెడ్ నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ సరిత మాట్లాడారు. నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సీసీ రోడ్లు వేయించా మన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

మల్లన్న స్వామిని దర్శించుకున్న డీసీసీ అధ్యక్షులు



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో బుధవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద ఒగ్గు పూజారులు పట్నాలు వేసి అగ్నిగుండాలను తొక్కారు. ఈ కళ్యాణం మహోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న కల్యాణం జరపడం ఎంతో సంతోషకరమైనదని తెలిపారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ మల్లన్న దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్కన్న గారి లింగం గౌడ్, ఆలయ చైర్మన్ బొమ్మనీ మల్లేశం, కాంగ్రెస్ నాయకులు పంజా మహేందర్, మారుతి, మధుసూదన్ రెడ్డి, మోహన్ రెడ్డి నసిరొద్దిన్ హబీబ్, నందగోకుల స్వామి, కాకి రాజయ్య తదితరులు నాయకులు యాదవులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలి

- ఎంపీపీ జంగం శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పెద్ద శంకరంపేట మండలం ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేట శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో నిర్వహించిన ఉగాది, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ భాగవతాల నుంచి మనం మంచి నేర్చుకొని ఆచరించాలన్నారు. ఉగాది విశిష్టత గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ కృష్ణ, శిశు మందిర్ ప్రబంధకారిని, పూర్వ విద్యార్థులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు జంగం రాఘవులు, కందుకూరి రవీందర్, బోట్ల ప్రకాశం, శ్రావణ్ కుమార్, కిషన్ రావు, దేశ్‌పాండే, సాయిలు , రాయిని మధు, గంగారెడ్డి, రవి వర్మ, జైహింద్ రెడ్డి, సీతారామారావు, రాజశేఖర్ రెడ్డి, మధు, ప్రధాన ఆచార్యులు వీరప్ప, ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కు వినతి

నవతెలంగాణ-నర్సాపూర్

ఇందిరా క్రాంతి పథంలో పనిచేస్తున్న అకౌంటెంట్లు, ఆపరేటర్లు తమ సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరుతూ బుధవారం శివంపేట మండల పరిధిలోని గోమారం గ్రామంలోని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి నివాసానికి వెళ్లి సునీత రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అకౌంటెంట్ల జిల్లా అధ్యక్షులు కొండి మల్లేశం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మహిళా సంఘాల సభ్యులకు సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ మాత్రం తమను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని సునితా రెడ్డికి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

ఎమ్మెల్యేను కలిసిన బీజేపీ నాయకుడు చక్రధర్ గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

ఉగాది పండుగ పురస్కరించుకొని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావును సిద్దిపేట బీజేపీ నాయకుడు చక్రధర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిద్దిపేటలో కాషాయ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలో సరికొత్త పంథాతో బీజేపీ ముందుకు సాగాలని తెలిపారన్నారు. అన్నింటికీ తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు సూచనలతో మరింత ఉత్సాహంతో ముందుకు సాగుదామన్నారు. అనంతరం ఎమ్మెల్యే రఘునందన్ రావును శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చక్రధర్ గౌడ్ సతీమణి ఆరోషిక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి సంఘం అధ్యక్షులుగా తిరుపతి రెడ్డి



నవతెలంగాణ-నంగునూరు

మండల పరిధిలోని సిద్దన్నపేట గ్రామ మంకాళమ్మ-మాతమ్మ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా చిలుకల తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గ్రామంలో రెడ్డి సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా డాకూరి శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులుగా పంగ శ్రీనివాస్ రెడ్డి, కత్తుల రాజిరెడ్డి (ఆర్టీసీ), కత్తుల రాజిరెడ్డి (కలెక్టర్), పరకాల శ్రీనివాస్ రెడ్డి, గంపల శ్రీనివాస్ రెడ్డి, డాకూరి మధుసూదన్ రెడ్డి, కత్తుల తిరుపతిరెడ్డి, కత్తుల రాజిరెడ్డి, చిలుకల ఎల్లారెడ్డి, గజ్జల తిరుపతిరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాట లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద అన్నదానం



నవతెలంగాణ-మర్కుక్

ఉగాది తెలుగు నూతన శోభకృత్ నామ సంవత్సరం సందర్భంగా మండలంలోని గణేష్ పల్లిలో గల బాట లక్ష్మీ నరసింహ స్వామి వారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చేబర్తి గ్రామానికి చెందిన చాట్లపల్లి లక్ష్మీ-దాసు దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మొతుకు మంజుల శ్రీరాములు ఆలయ పూజరి మోహన్ పంతులుతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పుట్ట మహేష్, మధు పంతులు, కృష్ణ, గ్రామస్థులు, భక్తులు, తదితరులున్నారు.

ఇల్లు దక్కనివారికి 75 గజాల స్థలం

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవ తెలంగాణ- గజ్వేల్

లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దక్కనివారికి 75 గజాల స్థలాన్ని ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావుల దృష్టికి తీసుకుపోయి ప్రయత్నం చేస్తానని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మొత్తం 1550 మందికిగాను 1100 మంది లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. మరో 450 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లాటరీ పద్ధతిలో ఇండ్లు దక్కకపోవడంతో ఆందోళన చెందారని అన్నారు. ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న మల్లన్న సాగర్ నిర్వాసితులకు ప్లాట్ల కేటాయింపు జరుగుతుందని అవి పూర్తిగా ఖాళీ చేయించి డ్రా పద్ధతిలో ఇండ్లు వచ్చిన వారికి గృహప్రవేశాలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్సీ కవితపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాతూరు గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ (32) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం పాములపర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2006-07 పదో తరగతి పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 29 వేలు,100 కిలోల బియ్యం అందజేశారు.

వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని రావురు కుల గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నూతన కమిటీని సర్పంచ్ కవిత రవీందర్ ఆధ్వర్యంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా మారెడ్డి శ్రీకాంత్ రెడ్డిచ ప్రధాన కార్యదర్శిగా గొట్టం మధు, ఉపాధ్యక్షులుగా నీరటి రవీందర్, శ్రీకాంత్,నవీన్ కుమార్, కోశాధికారిగా లక్కర్స్ రంజిత్ కుమార్, కార్యదర్శులుగా వేణు,బండి, శ్రీనివాస్, బాలకిషన్, శ్రీశైలం, సలహాదారులుగా బాలరాజు, రాములు శ్రీధర్ రెడ్డి ,లక్ష్మీనారాయణ, వెంకటేష్ సభ్యులుగా శ్రీనివాస్, రాజు, వెంకటి నరేష్‌ను ఎన్నుకున్నారు.

ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రదమాంధ్ర పాలకుడు, నవశకానికి నాంది పలికిన శక పురుషుడు శాలి వాహన చక్రవర్తి జయంతి ఉత్సవాన్ని సిద్దిపేట జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీను ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. శాలివాహన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కులంలో పుట్టి... దేశాన్ని పాలించిన మహనీయుడి గురుంచి ఇప్పటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, మనపై ఉందన్నారు. గొప్పవాళ్లని స్మరించుకుంటే ఇప్పటితరం కూడా ధైర్యంగా ఉంటారని అన్నారు. ఈ మహనీయుని విగ్రహాన్ని త్వరలోనే నర్సాపూర్ హైవే చౌరస్తా లో మంత్రి హరీశ్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు సూచనలతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు నార్లపురం తిరుపతి, జిల్లా వృత్తి విభాగ అధ్యక్షులు కట్కూరి రవీందర్, పైలేట్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ నేలుట్లా విజయ్, జిల్లా యువజన వర్కింగ్ అధ్యక్షులు శనిగరం అంజనేయులు, నియోజికవర్గ కో కన్వీనర్ శనిగరం మహేష్, జిల్లా సహాయక కార్యదర్శి రేణికుంట రమేష్, జిల్లా నాయకులు రాదారం నాగరాజు, దరిపల్లి శ్రీనివాస్, దరిపల్లి నాగరాజ్, దరిపల్లి ప్రసన్న, రాజు, చిన్నకోడూర్ అధ్యక్షులు దరిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వర్కోల్ రాములు ,పట్టణ ఉపాధ్యక్షులు రాదారం కనకయ్య పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న అరెస్ట్ బాధాకరం

- టీపీసీసీ సభ్యులు డాక్టర్ సంజీవ్‌రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్

క్యూన్యూస్ మల్లన్న అరెస్ట్ చెయ్యడం బాధాకరమని టీపీసీసీ సభ్యులు డాక్టర్ సంజీవ్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏచ్చరించారు. ప్రభుత్వం తీన్మార్ మల్లన్న అరెస్ట్ చెయ్యడం అంటే పత్రిక స్వేచ్ఛ హరించడమే నన్నారు. ప్రశ్నిస్తే అరెస్ట్ చెయ్యడమంటే ప్రజాసమ్య ము కుని చెయ్యడమే నన్నారు. ప్రజల తరుపున ప్రశ్నిస్తే ప్రభుత్వ ము లోపాలు సరిదిద్దుకు పోకపోతే ప్రభుత్వాలె కూలిపోతాయాని జ్యోష్యం చెప్పారు. ప్రశ్నిచ్చుకు పోయినోళ్లను అరెస్ట్ చేసుకుంటూ పొతే జైళ్లు సరిపోవ్వన్నారు. ప్రభుత్వానికి ప్రతి పక్షం మంచి మార్గంలో నడిపించుటకు కృషి చేస్తుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువ కూలీల మృతి

అతివేగంగా వచ్చి ఢీకొట్టిన బొలోరో వాహనం
అక్కడికక్కడే ఒకరు, మార్గమధ్యలో మరొకరు
ఎస్సై కిరణ్ రెడ్డి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులీలు మృతి చెందిన ఘటన సిద్ది పేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు శివారు వద్ద బుధవారం జరిగింది. పోలీసుల వివరాలు ప్రకారం దుబ్బాక మండలం చేరువాపూర్ గ్రామానికి చెందిన చిట్టపాక విజయ్ (23), బదనకంటి రఘు (25) రోజువారీగా కూలి నిమిత్తం ఉదయం సిద్ధిపేటకు వచ్చారు. పనులు ముగించుకొని సాయంత్రం సమయంలో తిరిగి ఇంటికి ప్రయాణమయ్యారు. రూరల్ మండలం ఇర్కోడ్ వద్దకు రాగానే ఎదురుగా దుబ్బాక నుండి సిద్దిపేట వైపు వస్తున్న బొలోరో గూడ్స్ వాహనం విజయ్, రఘులు వెళ్తున్న బైకు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో విజయ్ రఘు రోడ్డుపై పడిపోయారు. దీంతో విజయ్ తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడే తీవ్ర గాయాలైన రఘును వైద్య నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యం నిర్ధారించారు. మృతుడి విజయ్ తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కిరణ్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

ఇట్లు సినిమా ట్రీజర్ లాంచ్ చేసిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్‌లో బుధవారం ఇట్లు సినిమా ట్రీజర్ లాంచ్ చేసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి లాంచ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్లు సినిమా గజ్వేల్ వాసి రోషి రెడ్డి మాటలు, పాటలు దర్శకత్వం వహించి గజ్వేల్ ప్రాంతంలో నిర్మించిన చిత్రం ఈనెల 24 న విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్లు సినిమా ట్రైలర్ లాంచ్ చేశారని, సినిమా బాగుందని ఈ ప్రాంతంలో నిర్మించిన చిత్రం అందరూ చూసి ఇట్లు సినిమా ను ఆదరించాలని కోరారు. ఇట్లు సినిమా దర్శకులు రోషిరెడ్డి మాట్లాడుతూ ఇట్లు సినిమా గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాలుగా నిర్మించి ఈ నెల 24 న రెండు తెలుగు రాష్ట్రాలలో విడుదల చేస్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ తిరుమల టాకీస్ లో విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ చూసి నచ్చితే నలుగురికి చెప్పాలని ఇట్లు సినిమా ను ఆదరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య,సినీ హీరో అనిల్ ముగిలి, పద్మశాలి సంఘం అధ్యక్షులు దుర్గ ప్రసాద్,నాయకులు , పొద్దుటురి శ్రీనివాస్,ప్రసాద్,వెంకటేష్,ఇట్లు సినిమా సహ నిర్మాత డాక్టర్ లింగం,ఇట్లు సినిమా బృందం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది పండుగ వేడుకలు













నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రజలంతా సిరి సంపదలు సుఖ సంతోషాలతో ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలో మరకత శివాలయం వద్ద ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ,మంత్రి హరీష్ రావు ,ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ల సహకారంతో హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు . ప్రజల సహకారంతో హుస్నాబాద్ పట్టణానికి స్వచ్ఛ సర్వేక్షన్ లో రెండుమార్లు అవార్డు అందుకున్నామని అన్నారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువుకు పర్యాటక శాఖ నుంచి మూడున్నర కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. పట్టణంలో పలు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, జనగామ రత్నమాల ,వాల సుప్రజ, భూక్య సరోజన, కోమటి స్వర్ణలత, పెరకు భాగ్యరెడ్డి ,బొజ్జ హరీష్ , గోవింద రవి,దొడ్డి శ్రీనివాస్ ,వల్లపు రాజు, కోఆప్షన్ సభ్యుడు ఐలాండ్ శంకర్ రెడ్డి పున్నసది, బొ ల్లి శ్రీనివాస్, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

గ్రామాలలో ఉగాది వేడుకలు

హుస్నాబాద్ మండలంలోని గ్రామాలలో బుధవారం ఉగాది వేడుకలను సర్పంచ్ లు ఆలయాల వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఉగాది పచ్చడి చేశారు. అనంతరం పంచాంగం రాశుల వారిగా జాతకులను పూజారి చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు తోడేటి రమేష్, దుంద్రా భారతి జనార్దన్, పోలవేనీలతో సంపత్, కేసిరెడ్డి రామచంద్రారెడ్డి, గంగం మదన్ మోహన్ రెడ్డి, పిట్టల సంపత్, బత్తుల సునీత శ్రీనివాస్, గీకురు రాజేశ్వరి వెంకటేశం, బత్తిని సాయిలు, వంగ విజయలక్ష్మి వెంకటరామిరెడ్డి, తరాల లతా మహేందర్, లావుద్య సరూప లింగయ్య, రజిత పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్ : షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పండుగ ప్రతీక అని చౌదర్ పల్లి సర్పంచ్ కుమార్ అన్నారు. అక్బరుపేట భూంపల్లి మండల కేంద్రంలోని చౌదర్ పల్లి గ్రామంలో బుధవారం ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జీవితంలోప్రతి ఒక్కరికి కష్ట,సుఖాల అనే రెండు రుచులు ఉంటాయని వాటిని అధిగమించడమే జీవితమని తెలిపారు.6 రకాల రుచులతో చేసేది ఉగాది పచ్చడి మనవుడిలో కఫ,వాత, పైత్యలను హరించి జీర్ణ క్రియను మెరుగుపరుస్తుందని అన్నారు.ప్రకృతి సిద్ధంగా దొరికే పదార్థాలతో చేసే ఉగాది పచ్చడి విశిష్టత గురించి అందరికి తెలిపారు. గ్రామస్తులంతా సుఖ సంతోషాలతో ఉండాలని హనుమాన్ ఆలయంలో ఉగాది పర్వదిననా ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళ గ్రామస్తులతో కలిసి పూజారి వద్ద పంచాంగ శ్రవణం ఆలపించారు

నవతెలంగాణ-చేర్యాల : తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలను చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ ఆవరణలో పట్టణ పురోహితులు, వేద బ్రాహ్మణులు దేశపతి రామచంద్రమూర్తి, మర్మా ముల రామచంద్ర మూర్తి, ఆలయ అర్చకులు శేషాచార్యులు, మూర్తి స్వామి, రాజు స్వామి లచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం పురోహితులు, వేద బ్రాహ్మణులను మున్సిపల్ చైర్ పర్సన్, వ్యాపార వేత్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి- శ్రీధర్ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తడక లింగం గుప్తా, వివిధ వ్యాపార, రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మండల పరిధిలోని అయా గ్రామాల్లోని తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.తెలుగు నూతన శ్రీ శోభాకృత నామ సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి,దాచారం శ్రీ రామాలయం,గాగీల్లపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయాల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో ప్రజాప్రతినిధులు,ప్రజలు పాల్గొని దర్శించుకున్నారు. మండల వ్యాప్తంగా పంచాగ శ్రవణం నిర్వహించారు.

నవతెలంగాణ-తొగుట : గుడికందుల గ్రామంలో బుధవారం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య, ఎంపీటీసీ, పిఏసీఎస్ ఛైర్మెన్ కన్న య్య గారి హరికృష్ణ రెడ్డి,గ్రామ పెద్దలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.అలాగే గుడి వద్ద వెంకటే శ్వర యూత్ అధ్యర్యంలో అన్నదానం నిర్వహించారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్ : ఉగాది పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా బుధవారం హనుమాన్ దేవాలయం ఆవరణలో పురోహితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పద్మ అశోక్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పులిగారి రమేష్ గౌడ్, ఉమ్మడి గోవిందరెడ్డి కమ్మరి యాదగిరి గొల్ల ఎల్లయ్య కర్రల అంజయ్య తోబడు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట : వెంకట్రావు పేట గ్రామంలో గ్రామ ప్రజల సమక్షంలో వేణుగోపాల స్వామి ఆలయంలో బుధవారం పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సత్యనారాయణ చార్యులు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు డబ్బికారి పెంటోజి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తుక్కాపూర్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో బుధవారం పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిక్కుడు చంద్రం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ జగదేవపూర్ : జగదేవపూర్ మండల వ్యాప్తంగా ఉగాది తెలుగు నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించుకున్నారు. తీగుల్ గ్రామ పంచాయతీ అయా గ్రామాల్లో వేదపండితులు పంచాంగ నాశ్రవణం చేశారు. అనంతరం ఉగాది పచ్చడి వితరణ చేయడం జరిగినది. గ్రామ ప్రజలకు ఒక్కరికి ఒక్కరు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : జిల్లా ప్రజలు ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. షడ్రుచులతో చేసిన ఉగాది పచ్చడిని ప్రజలు సేవించి , తమ గృహాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించి, ఉగాది పచ్చడి భక్తులకు పంపిణీ చేశారు. భక్తులకు అక్కడి పూజారులు పంచాంగ శ్రవణము చేశారు. భక్తుల రాశి ఫలాలు వినిపించారు.

నవ తెలంగాణ - సిద్దిపేట : ఉగాది సందర్భంగా ఉమాపతి రామేశ్వర శర్మ చే పంచాంగ శ్రవణం, గోమాత పూజ చేయడం జరిగిందని వాసవీ క్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఉమాపతి రామేశ్వర శర్మ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు వర్షాలు బాగా పడాలని అన్నారు. అనంతరం వచ్చే సంవత్సరంకు సంబంధించిన పంచాంగ వివరాలను వివరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ప్రెసిడెంట్ తొడుపునూరి కృష్ణవేణి, ఆరవపల్లి హరికిరణ్, కార్యదర్శులు చకిలం రవి, కొమరవెల్లి కల్పన, ట్రెజరర్ తిమ్మిశెట్టి విజయలక్ష్మి, పిఆర్ఓ మంకాల సంతోష్, కొత్తకొండ రాజు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక : దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో







గల శ్రీ మార్కండేయ దేవాలయంలో ఉగాది పర్వదిన సందర్భంగా బుధవారం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పద్మశాలి సమాజం అధ్యక్షుడు బడుగు రాజు అధ్వర్యంలో వైదిక నిర్వాహకులు ధరణీనాథ్ శర్మచే శోభకృత్ నామ ఉగాది పంచాంగ శ్రవణం పటించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి క్యాబినేట్ సభ్యులు,సమాజం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఘనంగా ఉగాది వేడుకలు నిర్వహించారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళల్లో ప్రధాన కూడళ్లలో, గ్రామపంచాయతీల వద్ద ఉగాది పంచాంగం శ్రావణ పఠనం చేశారు. ఒకరినొకరు శోభకృత్ నామ, నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో నిర్వర్తిస్తూ, వృత్తి, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ రంగములలో నిత్యఉల్లాసంతో, లాభాలతో విలసిల్లాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.







మూడోసారీ బీఆర్ఎస్‌దే అధికారం

గజ్వేల్ జెడ్పీటీసీ పంగ మల్లేశం



నవతెలంగాణ -గజ్వేల్

మూడోసారీ అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని గజ్వేల్ జెడ్పీటీసీ పంగా మల్లేశం అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దరికి చేరి ప్రభుత్వం ప్రజల ఆదరణ పొందుతుందని ఆయన చెప్పారు. పార్టీ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు దరికి తీసుకపోయి ప్రచారం నిర్వహించాలన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీ లను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. రైతు సంక్షేమానికి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ లో నిర్మించి రైతులకు సాగునీరు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామని ఆయన అన్నారు. విద్యుత్ నిరంతరంగా అందిస్తూ దేశంలోనే గుర్తింపు పొందామన్నారు. రైతు బీమా, రైతు బంధువు, రుణమాఫీ, తోపాటు మహిళల పేరిట సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. ఎవరికి సాధ్యం కానీ అభివృద్ధి పనులు చేపట్టడం కేసీఆర్కే దక్కిందన్నారు. బిజెపి పగటి కలలతో ముందుకు వెళుతుందన్నారు. అదే టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రగతితో ముందుకు వెళుతుందన్నారు. కాంగ్రెస్ ఇప్పుడు కాళ్ల మీద నడుస్తుంది అన్నారు. పగటి కలలు, కాళ్ల మీద నడకలు తెలంగాణ ప్రజలు నమ్మే రోజులు పోయాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశ చిత్రపటంలో పెట్టే దమ్ము ధైర్యం ఒక కేసీఆర్కే ఉందన్నారు. మరో 20 సంవత్సరాల పాటు తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉంటుందని ఆయన అన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్ల ఫైనల్ లిస్ట్‌లో మళ్లీ అదే తంతు

అనర్హుల పేర్లు వచ్చాయంటూ ఆందోళన



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ తరచూ విమర్శలకు దారితీస్తుంది. ఎంక్వైరీ ఆఫీసర్‌లు నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించడం లేదన్న ఆరోపణలు ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 10 న 310 మంది అర్హులంటూ విడుదల చేసిన జాబితాలో సగం మందికి పైగా అనర్హుల పేర్లు వచ్చాయని లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఆ జాబితా అంతా తప్పుల తడకగా ఉందని లబ్ధిదారులు మండిపడ్డారు. వీరికి మద్దతుగా మళ్లీ సర్వే చేపట్టి అర్హులకు కేటాయించాలని కోరుతూ ఇటు అధికార పార్టీ కౌన్సిలర్లు అటు బీజేపీ నేతలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు చేశారు. ఏళ్ల తరబడి కిరాయి ఇళ్లల్లో ఉంటున్న తమకు ఈసారి కూడా డబుల్ బెడ్ రూం లిస్టులో పేర్లు రాలేవని పలువురు బాధితులు వాపోతున్నారు.కాగా ఈ నెల 21 న మున్సిపల్ కార్యాలయం వద్ద వేసిన 346 మంది పేర్లతో వేసిన తుది జాబితా సైతం గందరగోళంగా ఉంది. కొంతమంది పేర్లు వేరువేరు క్రమసంఖ్యల్లో (పలుమార్లు) వచ్చాయని దీనిలో కూడా ఆర్థికంగా ఉన్నవారికి,గతేడాది డ్రా లో డబుల్ బెడ్ రూం లబ్ది పొందిన వారి కుటుంబంలో నుండి మరొకరికి వచ్చాయని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.ఈసారి వేసిన జాబితాలో కూడా అక్రమాలు జరిగాయని పట్టణానికి చెందిన బాధితులు గుండ్ల ప్రమీల, గోరిట్యాల లత,గుండ్ల బాలరాజు, పనేటి శాంతమ్మతో సహా పలువురు దుబ్బాక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.మొదటి రెండు లిస్టుల్లో తమ పేర్లు వచ్చాయని ఈ నెల 21న వేసిన తుది జాబితాలో తమ పేర్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తిరిగి రీ సర్వే చేసి తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

టీఎస్పీఎస్సీ బాడీని రద్దు చేయాలి

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 48 గంటల దీక్ష
దీక్షను ప్రారంభించిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును సెట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి టీఎస్పీఎస్ బాడీని రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మోహన్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు బుధవారం సిద్దిపేటలో 48 గంటల దీక్షను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించి ప్రశ్నపత్రాల లీకేజీ కేసును సిబిఐకి అప్పజెప్పాలని అన్నారు. అంతకుముందు జిల్లా నన్ను మూలల నుండి సిద్దిపేటకు చేరుకున్న కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి దీక్షా స్థలానికి చేరుకొని దీక్షను ప్రారంభించారు. కార్యక్రమంలో దేగల వెంకటేష్,లింగంపల్లి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ , జిల్లా కోశాధికారి రోమాల బాబు , సిద్దిపేట జిల్లా కార్యదర్శులు మంద పాండు, బాకురి అశోక్, కొండనోళ్ళ నరేష్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షులు పుల్లూరి ఉమేష్ ,సిద్దిపేట టౌన్ మహిళ కన్వీనర్ స్వప్న రెడ్డి , గజ్వేల్ అసెంబ్లీ అధ్యక్షులు గూడూరి కర్ణాకర్, దుబ్బాక అసెంబ్లీ అధ్యక్షులు జింక సంజీవులు, హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు రాజు,వివిధ అసెంబ్లీ కమిటీ నాయకులు, మండల, సెక్టార్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.